ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
3★★
సోమవారం 16 సెప్టెంబరు 2024



ప్రతిపాదనలకే పరిమితమైన..
చిలుక వాగుపై బ్రిడ్జి నిర్మాణం 6లో..

పార్వతీ తనయుడికి ప్రత్యేక పూజలు
మహిళల కుంకుమ పూజలు 6లో..

ప్రాణం తీసిన అతివేగం
● రెండు వాహనాలను ఢీకొన్న ప్రైవేట్ బస్సు
● బైక్‌ను 150 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లడంతో..
● తాత, మనుమరాలు దుర్మరణం 5లో..



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ రఘుచందర్

కౌలు రైతు.. కష్టాల సాగు



● సర్కారుపై సన్నగిల్లుతున్న భరోసా
● కాంగ్రెస్ ఎన్నికల హామీ అమలుకు తప్పని ఎదురుచూపు

జగిత్యాల, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): అర ఎకరం భూమి లేకపోయినా వ్యవసాయంపై మక్కువతో భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తు న్న రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. కౌలు రైతులను ఆదుకోవటానికి ఏటా ఆర్థిక సాయం అందజే యనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ప్రకటించింది. అందుకు వ్యవసాయ శాఖ ద్వారా కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియ చేపడతామన్నారు. దీంతో సాధారణ పట్టాదారు లైన రైతుల మాదిరిగానే తమకూ భరోసా వస్తుందని కౌలు రైతులు ఆశిం చారు. కానీ వానాకాలం సీజన్ పూర్తి కావస్తున్నా ప్రభుత్వం నుంచి దాని పై ఎలాంటి ప్రకటనా లేకపోవటంతో ఆశ సన్నగిల్లుతోందని కౌలు రైతు లంటున్నారు. పట్టా భూములు ఉండి ఇతరులకు కౌలుకు ఇస్తున్న వారికి సైతం ఈ ఏడాది వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతు భరోసా జమ కాలేదు. జిల్లా వ్యాప్తంగా 2,39,818 మంది రైతులుండగా సన్న, చిన్న కారు రైతులు 1,10,218 మంది ఉన్నారు. జిల్లాలో కౌలు రైతులు 28,567 మంది ఉన్నారు.

● పంట సాగుకు అప్పు చేయాల్సిందే...

పంట సాగుకు ప్రతీ యేడాది అప్పులు చేయాల్సిందేనని రైతులు వాపో తున్నారు. తీరా పంట సాగు చేస్తే అతి వృష్టి, అనావృష్టితో ప్రతీ యేడాది నష్టపోతున్నామని కౌలు రైతులు అంటున్నారు. ఒక వేళ పంట చేతికొచ్చి నా గిట్టు బాటు ధర లభించదని రైతులు అంటున్నారు. కౌలు రైతులకు అగ్రిమెంట్‌తో సంబంధం లేకుండా పంట నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ పరిహారం అందించాలని కోరుతున్నారు.

● గుర్తింపు మార్గదర్శకాలేవి...

ప్రభుత్వ నిర్ణయం మేరకు వ్యవసాయ శాఖకు కౌలు రైతుల గుర్తింపునకు ఇప్పటి వరకు మార్గదర్శకాలే రాలేదని వ్యవసాయశాఖ అధికారులంటున్నారు. అయితే సీజన్ ముగిసిన తర్వాత రైతులు తాము కౌలుకు తీసుకున్న పొలాలను వదిలితే గుర్తింపు ప్రక్రియ కష్టమని వ్యవసాయ విస్తరణ అధికారులంటున్నారు. మొత్తానికి కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియ ఇటు ప్రభుత్వానికి అటు వ్యవసాయ శాఖకు కత్తిమీద సాములా ఉంటుంది. అందువల్లనే దాని జోలికి వెళ్లకుండా ప్రభుత్వం దాటవేత ధోరణి తో వ్యవహరిస్తోందని సమాచారం. కౌలుకు సంబంధించి లిఖిత పూర్వక హామీ పత్రాన్ని రాసివ్వటానికి ఏరైతూ ముందుకురారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పట్టాదారులైన రైతులు ఏటా భూమి కౌలుకు ఇచ్చిన రైతులను మారుస్తున్నారు. పట్టాదారులైన రైతులు ప్రభు త్వ నూతన విధానాన్ని ఆమోదించే అవకాశం లేదని కౌలు రైతులంటున్నారు.

● పెరిగిన కౌలు..

జిల్లాలో అత్యధిక కౌలు రైతులున్నది జగిత్యాల, మెట్‌పల్లి వ్యవసాయ డివిజన్లలోనే. వరి, మొక్కజొన్న, చెరుకు, పసుపు, పత్తి, మిరప సాగు కో సం ఏటా వేల సంఖ్యలో రైతులు భూములను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. కౌలు భరోసా అనగానే కౌలు ధర పెరిగింది. జిల్లాలో ము ప్పాతిక శాతం మందికి పైగా కౌలు రైతులకు ఎకరం తరి భూమి అయితే రూ. 20 వేలు, మెట్ట పంట అయితే రూ. 10 వేల వరకు తీసుకునే వారు. ఈ ఏడాది మాత్రం ఎకరం తరి భూమి రూ. 30 వేలు, మెట్ట రూ. 15 వేల వరకు తీసుకుంటున్నారని కౌలు రైతులంటున్నారు.

● అందని రాయితీ...

గతంలో వ్యవసాయ యాంత్రీకరణ, యంత్రలక్ష్మీ, ఆర్‌కేవీవై తదితర పథకాల ద్వారా యంత్రాలు, పనిముట్లను వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖల ద్వారా అన్ని పంటలు, కూరగాయల విత్తనాలను, షెడ్‌నెట్‌లను త దితరాలను రాయితీపై ప్రభుత్వం అందించేది. ప్రస్తుతం వీటి సరాఫ రా ను చేయడం లేదు. ఇటు రాయితీ అందక, అటు రైతు బంధు సాయం అందక మార్కెట్‌లో అప్పులు తెచ్చి కౌలు రైతు సాగు చేయాల్సి వస్తోంది. మక్కలు, వరి, కందులు తదితర పంట ఉత్పత్తులను ప్రభుత్వం కొను గోలు చేసినప్పుడు ఆన్‌లైన్‌లో సాగు నమోదై ఉన్న పట్టాదారుల పేరిట నే కొనుగోలు చేస్తున్నారు. దీంతో కౌలు రైతులు పంట విక్రయించడానికి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పంటల బీమా పథకాన్ని అమలు చేసి న ప్పుడు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతిన్న సందర్భాల్లోనూ నష్ట ప రిహారాన్ని పట్టాదారులైన రైతుల పేరిటే విడుదల చేస్తున్నారు. దీంతో పం టలు సాగు చేసే కౌలు రైతులకు పరిహారం సైతం అందడం లేదు.

● ఏ పథకమూ వర్తించక ఇక్కట్లు...

కౌలుకు భూములు రైతులు ఆ భూములకు అగ్రిమెంట్ చేసుకోకపో వడంతో వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన సౌకర్యం అందడం లేదు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సురెన్స్ అందడం లేదని కౌలు రైతులు వాపోతున్నారు. జిల్లాలో కొంత మంది రైతులు కౌలుకు భూములు తీసుకున్నా అగ్రిమెంట్ చేసుకోకుండా పంటలు వేస్తున్నారు. కౌలు రైతులు పంటలు నష్టపోతే ఏ పథకమూ వీరికి వర్తించడం లేదు. దీంతో పంటలు పండక, చేసిన అప్పులు తీర్చలేక ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారు.

కౌలు రైతుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

- ఇల్లందుల స్వామి, కౌలు రైతు, జగిత్యాల జిల్లా



గత కొన్ని సంవత్సరాలుగా సుమారు పది ఎకరాల వ్యవసాయ భూ మిని కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేస్తున్నాను. ప్రభుత్వం కౌలు రైతుల ఇబ్బందులను గుర్తించాలి. కౌలు రైతుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. విత్తనం నుంచి మొదలుకొని పంట విక్రయించే వరకు పలు కష్టాలు ఎదురవుతున్నాయి. పరిష్కారంపై పాలకులు దృష్టి సారించాలి

కౌలు రైతులకు భరోసా ఇవ్వాలి

- కల్లెం నారాయణ, కౌలు రైతు, బుగ్గారం



వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని వివిధ పంటలను సాగు చేస్తు న్న కౌలు రైతులకు భరోసా కల్పించాలి. కౌలు రైతుల కష్ట నష్టాలను ప్రభుత్వం గుర్తించాలి. సాధారణ రైతుల మాదిరిగానే కౌలు రైతులకు సైతం ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల్లో సరియైన భాగస్వామ్యం ఇవ్వాలి. కౌలు రైతుల కష్టాల పరిష్కారంపై ప్రత్యేక అధికార యంత్రాం గాన్ని నియమించాలి.

నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత

మెట్‌పల్లి, సెప్టెంబర్ 15(ఇబ్రహీంపట్నం) : పట్టణంలో వినాయక నిమజ్జనాన్ని ప్రజలు ప్రశాంతంగా, పండుగ వాతవరణంలో జరుపుకోవా లని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత-సత్యనారాయణ కోరారు. ఆదివారం వినాయక నిమజ్జనం జరిపే వట్టివాగు ప్రాంతంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా వట్టివాగు వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, లైటింగ్, జనరేటర్, రెండు క్రేన్లు, ఒక చైను మిషన్‌లతో పాటు బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వట్టివాడులో నీళ్ల నిల్వ ఉండేందుకు కట్ట వేసినట్లు తెలిపారు. భక్తులు సకాలంలో నిమజ్జనం ముగించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, డీఈ నాగేశ్వర్‌రావు, ఏఈ తిరుపతి, సిబ్బంది రత్నాకర్, ముజీబ్, నిజాం, మహేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీర్స్ డే



కేక్ కట్ చేస్తున్న ఇంజనీర్లు

కోరుట్ల, సెప్టెంబరు 15 : పట్టణం ఇంజనీర్స్ డే వేడుకలను ఇంజనీర్స్, లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్ష గుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లను అర్పించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు ఇంజనీర్స్‌ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్ : మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ఆదివారం ఇంజనీర్స్ డే వేడుకలను గ్రామ లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రత్నా అవార్డు గ్రహీత మోక్ష గుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లను అర్పించా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖలలో పని చేస్తున్న ఇంజనీర్స్‌ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు రాజనర్సు, గంగాధర్ గౌడ్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారోత్సవాలు విజయవంతం చేయాలి

కోరుట్ల, సెప్టెంబరు 15 : సాయిధ పోరాట వారోత్సవాలు విజయవంతం చేయాలని వామపక్ష పార్టీ నేతలు కోరారు. ఆదివారం పట్టణం లోని సి. ప్రభాకర్ భవనంలో వారోత్సవాలకు సంబంధించిన కరపత్రంను వామపక్ష నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ నెల 11 నుంచి 17 వరకు జరిగే 76వ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపలలో నిర్వహించి కార్మిక ఐక్యతను చాటాలన్నారు. వారం రోజుల పాటు జరుగు కార్యక్రమాలకు జాతీయ నాయకుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియజకవర్గ ఇంచార్జు జువ్వాడి నర్సింగ రావు హాజరు కానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నేతలు చెన్న విశ్వనాథ్, సుతారి రాములు, రాధ, మహమ్మద్ మౌలనా, ఉస్మాన్, రామిల్ల రాంబాబు, వెన్న సురేష్, భూమారెడ్డి, మునుగోరి హనుమంత్, గుడెల్లి రాజన్న, రమేష్ శ్రీహరి, ముక్రంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

నృసింహుడి సన్నిధిలో భక్తుల రద్దీ

ఆలయంలో జిల్లా అదనపు కలెక్టర్ పూజలు

ధర్మపురి, సెప్టెంబరు 15: ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి కుటుంబ సమేతంగా ఆదివారం సందర్శించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం వేదపండితులు, అర్చకులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ముఖ్య అర్చకులు నంబి నరసింహమూర్తి, అర్చకులు చక్రపాణి కిరణ్ వారిని ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ వారికి స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు బహూకరించి సత్కరించారు. అనుబంధ ఆలయాలను, అద్దాల మండపాన్ని కూడ సందర్శించారు. అంతకు ముందు యమ ధర్మ రాజు ఆలయం వద్ద గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు.



అద్దాల మండపంలో అదనపు కలెక్టర్ కుటుంబ సభ్యులు

నిమజ్జనానికి సర్వం సిద్ధం

● రెండు రోజుల పాటు కార్యక్రమం ● ఏర్పాట్లు చేస్తున్న మున్సిపల్ అధికారులు

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 15: తొమ్మిది రోజుల పాటు ఘనమైన పూ జలందుకున్న గణనాథుని నిమజ్జనానికి జిల్లా కేంద్రంలో అధికారులు ఏ ర్పాట్లు పూర్తి చేస్తున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ నిమజ్జన వేడుకలకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా మున్సిపల్, పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయంతో సర్వం సిద్ధం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఈ సారి సుమారు 800 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. వీటిని మంచినీళ్ల బావి సమీపంలో గల చింతకుంట చెరువులో నిమజ్జనం చేస్తారు. ఇప్పటికే అధికారులు చెరువులోని గుర్రపు డెక్కను, చెరువు చుట్టు పక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. గజ ఈతగాళ్లు, నాటు తెప్పలను సైతం అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. భారీ విగ్రహాలను ఆరు క్రేన్ల సాయంతో నిమజ్జనం నిర్వహించనున్నారు. 08 నాటు తెప్పలు, 26 మంది గజ ఈతగాళ్లు, సుమారు 70 మంది శానిటేషన్ సిబ్బందిని ఈ ఉత్సవాలకు వినియోగిస్తున్నట్లు ఇంజనీరింగ్ అధికారి చరణ్ తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం జిల్లా కేంద్రంలో నాలుగైదు రోజులుగా రహదారుల మరమ్మతులు, గుంతలున్న చోట ప్యాచ్ వర్క్‌లు పూర్తి చేస్తున్నారు. కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ అధికారులు, సిబ్బందితో కలిసి పట్టణంలో నిమజ్జనం జరిగే చింతకుంట చెరువును, నిమజ్జన రూట్ మ్యాప్‌ను పరిశీలించి, సిబ్బందకి తగు సూచనలు చేశారు.

● ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు

గణేష్ నిమజ్జన వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో భద్రత ఏర్పాట్లలో భాగంగా ఎస్పీ అశోక్ ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. నిమజ్జనానికి డీజేలకు అనుమతి లేదన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు విఘాతం, సామన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేయాలన్నారు.

● పట్టణంలో ట్రాఫిక్ మళ్లింపు

జగిత్యాలరూరల్ : జగిత్యాల పట్టణంలో గణేష్ నిమజ్జనాన్ని పరస్కరించుకుని ఈనెల 16, 17వ తేదీల్లో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నామని పట్టణ సీఐ వేణుగోపాల్ ఆదివారం తెలిపారు. కరీంనగర్ నుంచి ధర్మపురి, మంచి ర్యాల వెళ్లే హెవీగూడ్స్ వాహనాలను ఎస్సారెస్పీ కెనాల్ లక్ష్మీపూర్ బైపాస్ మీదుగా రాకపోకలు సాగించాలని, అలాగే కరీంగనర్ నుంచి నిజామాబాద్ వెళ్లే హెవీ గూడ్స్ వాహనాలను ఎస్సారెస్పీ కెనాల్ చల్‌గల్ బైపాస్ మీదుగా వెళ్లాలని సూచించారు. కోరుట్ల మెట్‌పల్లి వైపు నుంచి కరీంనగర్, మంచిర్యాల వెళ్లే హెవీ గూడ్స్ చల్‌గల్ బైపాస్ మీదుగా, అలాగే మంచి ర్యాల, ధర్మపురి నుంచి వచ్చే హెవీ గూడ్స్ వాహనాలను రాజీ వ్‌చౌక్ గొల్లపల్లి బైపాస్‌మీదుగా, ఎస్‌కెఎన్‌ఆర్ నుంచి పట్టణానికి వచ్చే వాహనాలు పాత బస్టాండ్ నుంచి గొల్లపల్లి బైపాస్‌మీదుగా వెళ్లాలని తెలిపారు. ధరూర్ నుంచి పట్టణానికి పొరపాటున వచ్చిన హెవీ గూడ్స్ వాహనాలు చిన్నకెనాల్ నుంచి గొల్లపల్లి బైపాస్‌మీదుగా రాజీవ్‌చౌక్ మీదుగా వెళ్లాలని సీఐ పేర్కొన్నారు. రాయికల్ నుంచి వచ్చే హెవీ వాహనాలు చల్‌గల్ బై పాస్ మీదుగా నడపాలని సూచించారు.

వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు ట్రాఫిక్ మళ్లింపు సూచనలు పాటించాలని సీఐ ఒక ప్రకటనలో కోరారు.



చెరువులో చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

● ఉత్సవాలకు భారీ బందోబస్తు

గణనాథుని శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. జిల్లా కేంద్రంలోని బైపాస్‌రోడ్, విద్యానగర్, పాతబస్టాండ్ ప్రాంతాల నుంచి వచ్చే గణపతు లు తహశీల్ చౌరస్తా నుంచి టవర్ సర్కిల్ మీదుగా చింతకుంట చెరువుకు వెళ్తాయి. అలాగే కొత్త బస్టాండ్, హౌసింగ్ బోర్డు కాలనీ, ధరూర్ క్యాంప్ ప్రాంతాల నుంచి నేరుగా టవర్ సర్కిల్‌కు కొందరు వయా తహశీల్ చౌరస్తా మీదుగా వెళ్తుంటాయి. ముఖ్యంగా టవర్ సర్కిల్ మీదుగా గణనాథులను నిమజ్జనానికి తరలిస్తారు. దీంతో పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ల వద్ద సుమారు 300 మంది పోలీసులతో భారీ బందోబస్తుకు ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. చింతకుంట చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్, ఆర్డీవో మదుసూధన్, మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి పరిశీలించారు.

● ఏర్పాట్లపై పెదవిరుపు?

రెండు రోజుల నిమజ్జన ఏర్పాట్ల నిమిత్తం సుమారు 30లక్షల నిధులు కేటాయించడంపై ప్రజల నుంచి సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ 30 లక్షల్లో నిమజ్జనం లైటింగ్స్‌కు 8.5 లక్షలు, బారికేడ్లకు 3.5 లక్షలు, క్రేన్స్‌కు 5 లక్షలు, నాటు తెప్పలకు 5 లక్షలు, గుర్రపు డెక్క తొలగింపునకు 1.6 లక్షలు, రోడ్లపై గుంతలు పూడ్చేందుకు ఐదు లక్షలు కేటాయించారు. ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా గుర్రపు డెక్క తొలగింపునకు నిధులు కేటాయిం చినప్పటికీ మున్సిపల్ వాహనాలు, సిబ్బంది, హరితహారం సిబ్బందిచే ప నులు నిర్వహించారని పలువురు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. అలాగే లైటింగ్ టెండర్‌లకు సంబంధించి ఓ వ్యక్తికి టెండర్ ఇ ప్పించేందుకు నిబంధనలు ఉల్లఘించినట్లు ఆరోపణలు వినిపించాయి. ఇ దిలా ఉంటే కేవలం రెండు రోజుల వేడుకలకు ఇంత పెద్ద మొత్తంలో ని ధులు కేటాయించి, నిధుల దుర్వినియోగానికి పాల్పడడంపై ప్రజలు పా లకవర్గం తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.



చింతకుంట చెరువులో నిమజ్జనం చేసేందుకు వెళ్తున్న కలెక్టర్, ఎస్పీ

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలోని గోదావరి నది వద్ద వినాయక నిమజ్జనం కోసం మున్సిపల్ పక్షాన ఆదివారం ఏర్పాట్లు చేశారు. రహదారుల పై గల గుంతల్లో సిమెంట్, కంకర నింపి పూడ్చి వేశారు. గోదావరి నది పరిసరాలను, స్నానఘట్టాలు, పోచమ్మ మైదానం వద్ద బ్లేడ్ ట్రాక్టర్‌తో చదును చేయించారు. పరిసరాలను శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించే పనులు చేపట్టారు. రహదారి పొడవుగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, వైస్‌చైర్మన్ ఇందారపు రామయ్య, ఇన్‌చార్జి కమీషనర్ గంగాధర్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి లేదు : ఎస్పీ అశోక్ కుమార్



నిమజ్జన వేడుకలను విజయవంతం చేసేందుకు పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేశాం. ఉత్సవాల నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటికే ట్రాఫిక్ డైవర్షన్‌కు ఆదేశాలు జారీ చేశాం. శబ్ద కాలుష్య నివారణకు డీజేలకు అనుమతి లేదు. నిమజ్జన రూట్‌లలో ఉన్న ప్రధాన కూడళ్లలో భారీగా పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేశాం. శాంతి యుత వాతావరణంలో నిమజ్జన ఉత్సవాలు జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి.



ధర్మపురి గోదావరి వద్ద మైదానాన్ని చదును చేయిస్తున్న సిబ్బంది



'నవోదయ'లో కళోత్సవాలు ప్రారంభం

● వివిధ జిల్లాల నుంచి విద్యార్థుల రాక


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రిన్సిపాల్ మంగతాయారు

చొప్పదండి, సెప్టెంబరు 15: జవహర్ నవోదయ విద్యాలయంలో కళోత్సవాలు 2024 ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను ప్రిన్సిపాల్ మంగతాయారు, రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ దాస్యం సేనాధిపతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. క్లస్టర్ స్థాయిలోని 9 జిల్లాల నవోదయ విద్యాలయాల నుంచి విద్యార్థులు ఈ ఉత్సవాలకు హాజరుకాగా వివిధ పోటీలో పాల్గొన్నారు. ఆదివారం ఆదిలాబాద్, రంగారెడ్డి, మెదక్, వరంగల్ విద్యాలయాల విద్యార్థులు పాటలు, చిత్రలేఖనం, నృత్యం పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కేబీ శర్మ, కట్ట మంజుల, సత్యనారాయణ, రాధాకృష్ణ వ్యవహరించారు. కాగా ఉత్సవాలు రెండురోజుల పాటు జరుగనున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గల్ఫ్ కుటుంబాలకు ప్రాధాన్యమివ్వాలి

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 15: విదేశాల్లో ఉపాధి పొందుతూ, తెలంగాణ ఖజానాకు ఆదాయం సమకూర్చుతున్న గల్ఫ్ కుటుంబా లకు ప్రభుత్వం అండగా నిలిచి, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ రాశారు. సుమారు 15లక్షల కుటుంబాలకు పైగా గల్ఫ్ దేశాలలో ఉపాధిని పొందు తున్నారన్నారు. సగటున ఒక్కో కుటుంబానికి నెలకు రూ.10వేల వేతనం పొదుపుగా భావించిన నెలకు రూ.1500 కోట్ల విదేశీమారక ద్రవ్యం సమకూర్చబడుతుందన్నారు. ఇదే లెక్కన ఏడాదికి 18వేల కోట్లు, గడిచిన పదేళ్ల తెలంగాణ పాలనలో సుమారు లక్ష80వేల కోట్ల ఆదాయం చేకూరిందనేది స్పష్టమవు తుందన్నారు. ఇందులో నుంచి ఏ మార్గం ద్వారా ఖర్చు పెట్టిన కనీసం 10శాతం అమ్మకపన్నుద్వారా సుమారు 18వేల కోట్లు ఆదాయం గల్ఫ్ కుటుంబాలద్వారా వచ్చిందని భావించక తప్పదన్నారు. ఇంత ఆదాయం రాష్ట్రానికి ఒనగూర్చిపెడుతున్న తెలంగాణ గల్ఫ్ బిడ్డలకు కనీసం ఒక్కపైసా లాభం ఒనగూర్చకపోవడం దురదృష్టకరం అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్న బిడ్డలు దురదృష్టవశాత్తు గల్ఫ్‌లో మరణిస్తే వారికి కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు, విదేశాల నుంచి తిరిగి వచ్చిన కార్మికులకు స్వదేశంలో స్థిరపడేందుకు స్వయం ఉపాధి పథకాల్లో ప్రాధాన్యత, వారి పిల్లలకు గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు ప్రాధాన్యత, గృహవసతి కల్పించడం ప్రభుత్వం బాధ్యతగా భావించాలన్నారు. వీటితో పాటు కేరళ రాష్ట్ర తరహాలో కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు.


మత్స్యకారుడి వలకు చిక్కిన కొండచిలువ

గన్నేరువరం, సెప్టెంబరు 15 : మండల కేంద్రానికి చెందిన మత్స్యకారుడు రంగనవేణి రాజేశం ఆదివారం లోయర్ మానేరు డ్యాంలో చేపలు పట్టేందుకు వెళ్ళగా అతడు వేసిన వలకు భారీ కొండచిలువ చిక్కింది. వలకు చిక్కిన కొండచిలువ సుమారు మూడు మీటర్ల పొడవు ఉండడంతో తోటి మత్స్యకారుల సాయంతో బయటకు లాగారు. ఒడ్డుకు తీసుకెళ్లిన కొద్దిసేపటికే కొండచిలువ మృతి చెందినట్లు వారు తెలిపారు.





















వస్తోంది.. 'వందేభారత్'



- నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్‌కు నడవనున్న రైలు
- నేడు నాగ్‌పూర్‌లో ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- రాష్ట్రంలో రామగుండం, కాజీపేటలో మాత్రమే హాల్టింగ్ సౌకర్యం
- వారంలో మంగళవారం మినహా ఆరు రోజులు నడవనున్న రైలు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

దేశంలోనే అత్యంత వేగంగా నడిచే రైలుగా పేరొందిన వందే భారత్ రైలు నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్ వరకు నడవనున్నది. ఇప్పటివరకు రాష్ట్రంలో వందే భారత్ రైళ్లు విశాఖపట్నం-సికింద్రాబాద్, కాచిగూడ-తిరుపతి మధ్య నడుస్తున్నాయి. నాగ్‌పూర్-సికింద్రాబాద్‌కు నడిచే వందే భారత్ రైలును భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 16వ తేదీన గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో వర్చువల్‌గా సాయంత్రం 4.15 నిమిషాలకు పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు. దీంతో పాటు అదేరోజు పూణె-హుబ్లీ, కోలాపూర్-పూణె వరకు కూడా మరో రెండు వందేభారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్‌కు నడవనున్న వందే భారత్ రైలుకు తెలంగాణలో పెద్దపల్లి జిల్లా రామగుండంతో పాటు వరంగల్ జిల్లా ఖాజీపేటలో ఆగనున్నది. వారంలో మంగళవారం మినహా అన్ని రోజుల్లో నడవనున్నది. ఈ రైలు 20 కోచులతో గంటకు 130కిలోమీటర్ల వేగంతో ప్రయాణించనున్నది. రామగుండం నుంచి సికింద్రాబాద్‌కు 3 గంటల్లోనే చేరుకోనున్నారు. ఈ రైలును సోమవారం నాగ్‌పూర్‌లో ప్రారంభించిన తర్వాత రాత్రి 19:30 గంటలకు రామగుండం చేరుకోనున్నది. అక్కడ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ స్వాగతం పలకనున్నారు. రెగ్యులర్‌గా ట్రైన్ నంబర్ 20101 నాగ్‌పూర్‌లో ఉదయం 5:43 గంటలకు బయలుదేరనున్నది. సేవగ్రా మ్‌కు, 7:03 గంటలకు చంద్రాపూర్‌కు, 7:20 గంటలకు బల్లార్షకు చేరుకుంటుంది. అక్కడి నుంచి రామగుండంకు 9:08 గంటలకు చేరుకుని 9:10 గంటలకు బయలు దేరుతుంది. 10:04 గంటలకు ఖాజీపేటకు, మధ్యాహ్నం 12:15 గంటలకు సికింద్రాబాద్ చేరుకోనున్నది. తిరిగి ట్రెయిన్ నంబర్ 20102 సికింద్రాబాద్‌లో మధ్యాహ్నం 13:00 గంటలకు బయలుదేరి ఖాజీపేటకు 14:18 గంటలకు, రామగుండంకు 15:13 గంటలకు, బల్లార్షాకు 17:25 గంటలకు, చంద్రాపూర్‌కు 17:40 గంటలకు, సేవగ్రామ్‌కు రాత్రి 19:13 గంటలకు, నాగ్‌పూర్‌కు 20:20 గంటలకు చేరుకోనున్నది.

● అక్టోబరు 23 నుంచి వారాంతపు ప్రత్యేక రైళ్లు..

ప్రయాణికుల సౌకర్యార్థం మధ్య రైల్వే జోన్ పూణె డివిజన్ అధికారులు వారాంతపు ప్రత్యేక రైళ్లు(పూణె నుంచి కరీంనగర్ వరకు) నడపనున్నారు. ఈ ప్రత్యేక రైళ్లు వచ్చే నెల 23వ తేదీ నుంచి పూణె రైల్వే స్టేషన్‌నుంచి ప్రారం భం అవుతాయి. ఈ ప్రత్యేక రైళ్లు ఎగువ మార్గంలో 4 ట్రిప్‌లు, దిగువ మార్గంలో 4ట్రిప్‌లు నడుస్తాయి. రైలు సంఖ్య 01451 పూణె నుంచి కరీంనగర్ వారంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు దిగువ మార్గంలో అక్టోబర్ 21, 28, నవంబరు 4, 11 తేదీల్లో సోమవారం రాత్రి 10:45 నిమిషాలకు పూణె రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరి బుధవారం అక్టోబరు 23, 30 నవంబరు 6, 13 తేదీల్లో తెల్లవారు జా మున 2:00 గంటలకు కరీంనగర్ రైల్వేస్టేషన్ చేరుకుంటుంది. ఈ రైలు ప్రయాణ సమయం 27గంటల 15 నిమిషాలు, వీటిని 4 ట్రిప్పులు నడపనున్నారు. రైలు సంఖ్య 01452 కరీంనగర్ నుంచి పూణె వారాంతపు ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు ఎగువ మార్గంలో అక్టోబర్ 23, 30 నవంబర్ 6, 13వ తేదీల్లో బుధవారం ఉదయం కరీంనగర్ రైల్వే స్టేషన్ నుంచి 6 గంటలకు బయలుదేరి మరుసటిరోజు గురువారం ఉదయం 9:45 గంటలకు అక్టోబరు 24, 31 నవంబరు 7, 14 తేదీల్లో పూణె రైల్వే స్టేషన్ చేరుకుం టుంది. ఈ రైలు ప్రయాణ సమయం 29గంటల 45 నిమిషాలు. అలాగే ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాలోని మంచిర్యాల, సిర్పూర్ కాగజ్‌నగర్ ప్రజలకు ఈ రైలుద్వారా ఉదయం ఆదిలాబాదు వెళ్లడానికి ఎంతో ఉపయో గంగా ఉంటుంది. కరీంనగర్-పూణె-కరీంనగర్ ప్రత్యేక వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు వలన ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాదు జిల్లా కేంద్రాలు అనుసంధానం కానున్నాయి. ఈ రైలు పెద్దపల్లి జంక్షన్, బల్లార్శ జంక్షన్, మాజ్రీ కాదన్, ఆదిలాబాదు, ముద్ఖేడ్, నాందేడ్, పూర్ణా, పర్భని, ఔరం గాబాద్, మన్మాడ్, అహ్మద్‌నగర్, దౌండ్ మీదుగా నడవనున్నది. ప్రస్తుతం ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాలోని మంచిర్యాల, సిర్పూర్ కాగజ్‌నగర్ ప్రజలకు ఆదిలాబాదు వెళ్లడానికి రోడ్డు మార్గం తప్ప రైలు సౌకర్యం అందుబాటులో లేవు. ఈ రైలు అందుబాటులోకి వచ్చిన తరువాత చాలామంది దీనిద్వారా ఆదిలాబాదు ప్రయాణించే వీలుంటుంది. అలాగే ఈ రైలు ఐటీ పరంగా ఎంతో అభివృద్ధి చెందిన పూణె నగరాన్ని ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాల ప్రజల్ని అనుసంధానం చేయనున్నది. అలాగే ఈ పూణె వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు ద్వారా మహారాష్ట్రలోని ప్రముఖ దేవాలయాలు సందర్శించడానికి వీలుగా ఉంటుంది, చంద్రపూర్ (చాందా) మహంకాళి ఆలయం, కిన్వ ట్ రైల్వేస్టేషన్‌కి దగ్గర్లో ఉన్న మహూర్ శక్తిపీఠం (రేణుకాఎల్లమ్మ) ఆలయం, నాందేడ్‌లోని సిక్కుల పవిత్ర గురుద్వారా, ఔరంగాబాద్ (ఛత్రపతి శంబాజీనగర్)లోని అజంతా, ఎల్లోరా గుహలతో పాటు ప్రముఖ గృష్ణేశ్వర్ జ్యోతిర్లింగం, కోపర్‌గావ్ రైల్వేస్టేషన్ దగ్గర్లోని శిరిడీ సాయిబాబా దేవాలయంతో పాటు పూణెలోని వినాయకుని ఆలయాలు సందర్శించుకునే అవకాశాలున్నాయి. కరీంనగర్ నుంచి పూణె 01452 వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు అక్టోబరు 23, 30 నవంబరు 6, 13వ తేదీల్లో బుధవారం ఉదయం పెద్దపల్లి జంక్షన్ 6:45 గంటలకు వస్తుంది. ఈ రైళ్లకు పెద్దపల్లి జంక్షన్, రామగుండం, మంచిర్యాల, సిర్పూర్‌కాగజ్‌నగర్, ఆదిలాబాదు రైల్వేస్టేషన్‌లలో స్టాప్ సదుపాయం కల్పించారు. పూణెనుంచి వచ్చే టప్పుడు ఈ రైలు పెద్దపల్లి జంక్షన్‌కి బుధవారం రాత్రి 12:08 గంటలకు వస్తుంది. ఈ రైళ్లను సద్వినియోగం చేసుకోవాలని రైల్వే అధికారులు కోరుతున్నారు.

● చార్జీల వివరాలు..

సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్‌కు నడనున్న వందేభారత్ రైలు నంబర్ 20102లో కోచ్‌లను బట్టి చార్జీలను వసూలు చేయనున్నారు. సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్ వరకు చైర్‌కార్‌లో రూ.925 (ఆహా రం కలిపి), రూ. 885(ఆహారం లేకుండా), ఎగ్జి క్యూటివ్ క్లాస్‌లో రూ.1510 (ఆహారంతో కలిపి), రూ. 1305 (ఆహారం లేకుండా) చార్జీలు తీసుకోనున్నారు. సికింద్రాబాద్ నుంచి రామగుండంకు చైర్ కార్‌లో రూ.670 (ఆహారం లేకుండా), రూ.865 (ఆహారంతో కలిపి), ఎగ్జిక్యూటివ్‌క్లాస్‌లో రూ. 1510 (ఆహారంతో కలిపి), రూ.1305 (ఆహారం లేకుండా) చార్జీలు తీసుకోనున్నారు. ఈ రైలులు ఎటువంటి రాయితీలు వర్తించవు. వికలాంగుల కోటా, సీనియర్ సిటిజన్‌ల, ఇతరత్రా ఎవరికి కూడా రాయితీలు ఉండవని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

ప్రాణం తీసిన అతివేగం

- ద్విచక్ర వాహనాలను ఢీకొన్న ప్రైవేట్ బస్సు
- బైక్‌ని 150 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లడంతో.. తాత, మనువరాలు దుర్మరణం
- మనవడి పరిస్థితి విషమం
- అల్లీపూర్, ధర్మపురిలో తీవ్ర విషాదం


నారవేణి శ్రీనిధి (ఫైల్)


బైండ్ల లచ్చన్న (ఫైల్)

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 15 : ఓ ప్రైవేటు బస్సు అతివేగం ఇద్దరి ప్రాణాలను బలిగొంది. ఉత్సాహంగా గణేష్ నిమజ్జన వేడుకలు చూసేందుకు వెళ్తూ తాత, మనుమరాలు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. జగిత్యాలరూరల్ మండలంలోని పొలాసలో ఆదివారం ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. జగిత్యాల-ధర్మపురి జాతీయ రహదారిపై జగిత్యాలరూరల్ మండలంలోని పొలాస స్టేజీవద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఆగిఉన్న ఆర్టీసీ బస్సు ను ఓవర్‌టేక్ చేసే క్రమంలో అతివేగంగా రెండు ద్విచక్రవా హనాలను ఢీకొట్టింది. ఈఘటనలో రాయికల్ మండ లం అల్లీపూర్‌కు చెందిన బైండ్ల లచ్చన్న (52) ధర్మపురి పట్టణానికి చెందిన నారవేణి శ్రీనిధి (09) అక్కడిక్కడే మృతి చెందారు. జగిత్యాలరూరల్ ఎస్సై సధాకర్ తెలిపిన వివరాల ప్రకారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామా నికి చెందిన బైండ్ల లచ్చన్న కూతురు మమత ధర్మపురిలో ఉంటున్నారు. అల్లీపూర్‌లో జరుగుతున్న గణేష్ నిమజ్జన వేడుకలను పిల్లలకు చూపించాలని కూతురి కోరిక మేరకు ధర్మపురి నుంచి అల్లీపూర్‌కు మనుమడు, మనుమరాలును తీసుకొని ద్విచక్రవాహనంపై బయల్దేరారు. మార్గమధ్యలోని జగిత్యాలరూరల్ మండలం పొలాస వద్దకు చేరుకోగానే వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని కొండగట్టు నుంచి ధర్మపురి వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు నంబర్ (టీఎస్ 21 యూడీ 9955) అతి వేగంగా ఓవర్‌టేక్ చేసి బలంగా ఢీకొట్టింది. దీంతో వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బస్సు 150మీటర్ల మేర ఈడ్చుకెళ్లడంతో శ్రీనిధి, లచ్చన్న అక్కడి కక్కడే మృతి చెందారు. మృతదేహాలు నుజ్జునుజ్జై రహదారిపై చెల్లాచెరుదుగా పడిఉన్నాయి. మల్లి కార్జున్‌కు తీవ్ర గాయాల వడంతో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇదే ఘటనలో జగిత్యాలరూరల్ మండలం పొలాసకు చెందిన బూర్ల రాజన్న, బద్దెనపల్లి నర్సయ్యలు ప్రయాణిస్తున్న స్కూటీని సైతం బస్సు ఢీకొట్టడంతో తీవ్రగాయాలై జగిత్యాల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన స్థలాన్ని డీఎస్పీ రఘుచందర్, రూరల్ సీఐ కృష్ణారెడ్డి, ఎస్సై సధాకర్ పరిశీలించారు. నారవేణి మమత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపారు.

అతివేగం.. నిర్లక్ష్యం

జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస స్టేజీ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదానికి అతి వేగమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొండగట్టు వైపు నుంచి ధర్మపురి వైపు అతివేగంగా వస్తున్న ప్రైవేట్ బస్సు పొలాస స్టేజీ వద్ద ఆగిఉన్న ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేసే క్రమంలో ధర్మపురి నుంచి జగిత్యాల వైపు వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని వారు సంఘటన స్థలంలో చర్చించు కున్నారు. కొంత తక్కువ వేగంగా ఉంటే ప్రమాద తీవ్రత తగ్గి ఉండేదని స్థానికులు భావిస్తున్నారు. కుటుంబ సభ్యులు సంఘటన స్థలంలో రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతితో రాయికల్ మండలం అల్లీపూర్, ధర్మపురిలో తీవ్రవిషాదం చోటుచేసుకుంది.

శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో



జగిత్యాల, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి) : శ్రీరాం సాగర్ ప్రాజెక్టులోకి ఆదివారం ఇన్‌ఫ్లో కొనసాగింది. ఎస్సారెస్పీలోకి 25,840 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు కలిపి ప్రాజెక్టు నుంచి 25,840 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

క్రైం కార్నర్

వ్యక్తి రిమాండ్

హుజూరాబాద్, సెప్టెంబరు 15: హుజూరాబాద్‌లో ఓ యూట్యూబ్ ఛానల్‌కు చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ తిరుమల్‌గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పి సమ్మయ్య అనే వ్యక్తి భూపాల్‌పల్లిలో నివాసం ఉంటున్నాడు. జూలై నెలలో హుజూరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారిని టి సంపత్ అనే వ్యక్తి డబ్బులు అడిగినట్లు యూట్యూబ్ ఛానల్ వ్యక్తి సమ్మయ్య ఆడియో సోషల్ మీడియాలో వైరల్ చేశాడు. దీంతో సదరు సంపత్ తనకు సంబంధం లేదని, తాను ఎవరిని డబ్బులు అడగలేదని హుజూరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. యూట్యూబ్ ఛానల్‌కు చెందిన సమ్మయ్య అనే వ్యక్తి వేరే వ్యక్తి జగన్‌తో కావా లనే చేశాడని తేలింది. సమ్మయ్యను హుజూరాబాద్ డిపో క్రాస్ వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి నట్లు తెలిపారు. గతంలో సమ్మయ్యపై భూపాల్‌పల్లిలో రౌడీషీట్‌తో పాటు ఐదు కేసులు ఉన్నట్లు టౌన్ సీఐ తిరుమల్‌గౌడ్ తెలిపారు.

జ్వరంతో మహిళ మృతి


లక్ష్మి(ఫైల్)

ముత్తారం, సెప్టెంబరు 15 : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో గుజ్జుల లక్ష్మి(52) జ్వరంతో మృతి చెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... లక్ష్మి నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. ఆమెను కొడుకు రాజ్‌కుమార్ ఆదివారం 108 అంబులెన్స్‌లో పెద్దపల్లి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. లక్ష్మి భర్త నాలుగేళ్ల క్రితం మృతి చెందగా, తన కొడుకుతో కలిసి పోతారం గ్రామం లో కూలి పని చేసుకుంటూ జీవిస్తోంది.

పోలీసుల పేరు చెప్పి బైక్‌తో ఉడాయింపు

కరీంనగర్‌లో సినీ ఫక్కీలో చోరీ

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 15: పోలీసుల పేరు చెప్పి శనివారం రాత్రి యువకుడి వద్ద ద్విచక్రవాహనం తీసుకుని ఓ దొంగ ఉడాయిం చాడు. బాధితుడు, పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం కరీంనగర్ తిలక్‌రోడ్‌కు చెందిన బొజ్జ శివ బీటెక్ పూర్తి చేసి ఇంటివద్దనే ఉంటు న్నాడు. బొజ్జ శివ శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో తన రాయల్ ఎన్‌ఫీల్డ్(టీఎస్ 02 ఇఎక్స్ 7852) బైక్‌పై పని కోసం బయటకు వచ్చాడు. శివ శాస్త్రీరోడ్ ఒక మెడికల్ షాపు వద్దకు వచ్చేసరికి ట్రాఫిక్ పోలీసు వేషధారణ లో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి తాను ట్రాఫిక్ పోలీసునంటూ పరిచయం చేసుకున్నాడు. మా ఎస్ఐని తీసుకొని వస్తానని చెప్పి రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ తీసుకెళ్లాడు. ఆ వ్యక్తి ఎంతకీ రాకపోయేసరికి తాను మోసపోయానని శివ గ్రహించాడు. బైక్ కోసం రాత్రంతా వెతికిన శివ ఆదివారం ఒకటో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. శాస్త్రీరోడ్‌లోని సీసీ కెమెరాలను క్రైంపార్టీ పోలీసులు పరిశీలించి, నిందితుడి కోసం గాలిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గన్నేరువరం, సెప్టెంబరు 15 : మండలంలోని గుండ్లపల్లి స్టేజీ రాజీవ్ రహదారిపై వెళుతున్న బైకును వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాల య్యాయి. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న టీఎస్ 36జె1895 బైకును వెనక నుంచి టీఎస్ 28జె8868 కారు ఢీకొట్టింది. దీంతో బైక్ మీద ఉన్న ఇద్దరు ఎగిరిపడడంతో ఒకరికి కాలు విరగగా, మరొకరికి భుజానికి గాయం అయింది. స్థానికులు టోల్‌గేట్ అంబులెన్స్‌లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తులు హుజూరాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన ఉమాపతిరెడ్డి, సుభాష్ రెడ్డిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.


మిడ్ మానేరు ప్రాజెక్ట్

నిండుకుండలా మిడ్ మానేరు

బోయినపల్లి, సెప్టెంబరు 14: శ్రీరాజరాజేశ్వర జలాశయం (మిడ్ మానేరు) నిండు కుండలా మారింది. మేడిగడ్డ ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతలు లేకపోవడంతో ఈ ఏడాది మిడ్ మానేరు పూర్తిస్థాయిలో నిండుతుందా? అనే సందేహం తలెత్తింది. అయితే ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ నుంచి వరద నీరు వచ్చి చేరడంతో జలకళను సంతరించుకుంది. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఆదివారం ఉదయం వరకు మిడ్ మానేరులోకి 48.859 టీఎంసీల వరద నీరు వచ్చి చేరగా ఇందులో శ్రీపాద ఎల్లంపల్లి ఎత్తిపోతల ద్వారా 23.978 టీఎంసీలు, ఎస్సారెస్పీ నుంచి 12.376, ప్రాజెక్టు ఎగువ భాగాన కురిసిన వర్షాలతో మానేరు, ములవాగు ద్వారా 12505 టీఎంసీల వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరింది. మిడ్ మానేరు నుంచి ఎల్ఎండీ ప్రాజెక్టుకు 10.127 టీఎంసీలు, ప్యాకేజీ 10లోని అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 17.534 టీఎంసీలు కుడి కాలువకు 0.079 మిషన్ భగీరథక, నీటి ఆవిరి కింద 0.813 టీఎంసీలు తరలివెళ్లాయి. దీంతో మిడ్ మానేరుపై ఆధారపడిన ప్రాజెక్టులకు నీటి కష్టాలు తప్పడంతో ప్రాజెక్టుపై ఆధారపడిన పంట భూములకు వానాకాలం, యాసంగి సాగుకు ఢోకా లేకుండా పోయింది. మిడ్ మానేరు పూర్తి స్థాయి నీటి మట్టం 318. మీటర్లకు ప్రస్తుతం 317.47కు చేరుకుంది. నీటి నిల్వ సామర్థ్యం 27.54 టీఎంసీలకు 26.19 టీఎంసీలకు చేరుకుంది.

వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ

పట్టపగలే ఇంట్లోకి దూరి దొంగతనం


బాధితురాలు సబ్బని రుక్కుమ్ బాయితో మాట్లాడుతున్న పోలీసులు

తంగళ్లపల్లి, సెప్టెంబరు 15 : తంగళ్లపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఆదివారం ఓ దుండగుడు పట్టపగలే ఇంట్లోకి దూరి వృద్ధురాలి మెడలో నుంచి బంగారు గొలుసు ఎత్తుకెళ్లాడు. బాధితురాలి వివరాల ప్రకారం.. తంగళ్లపల్లికి చెందిన సబ్బని రుక్కుమ్‌బాయి అనే వృద్ధురాలు ఆదివారం ఉదయం ఇంట్లో వంట చేసుకుంటోంది. దుండగుడు ఇంట్లోకి దూరి ఒంటిపై ఉన్న బంగారు గొలుసు లాక్కొని పరారయ్యాడు. వృద్ధురాలు అరుస్తూ ఇంటి బయటకు రాగా పక్కనే వినాయక మండపం వద్ద ఉన్న యువకులు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే దొంగ ద్విచక్ర వాహనంపై పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. సుమారు రెండున్నర తులాల బంగారు గొలుసు ఎత్తుకెళ్లి నట్లు బాధితురాలు తెలిపింది. రుక్కుమ్‌బాయి భర్త, కుమారుడు మృతి చెందగా ఒక్కతే ఉంటోంది. ఇది గమనించి పథకం ప్రకారం ఇంట్లోకి దూరి గొలుసు ఎత్తుకెళ్లినట్లు స్థానికులు భావిస్తున్నారు. ఎస్సై సుధాకర్ బాధితురాలి నుంచి వివరాలు సేకరించారు. పట్టపగలు చోరీ జరగడంతో పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దొంగ కోసం గాలిస్తున్నామని తెలిపారు.

వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 15: వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన ఆదివారం పెద్దపల్లిలో చోటు చేసుకుంది. శాంతినగర్‌కు చెందిన మోహన్‌రెడ్డి(58) ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తుండగా గోదావరిఖని నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న కోళ్లవ్యాన్ ఢీకొట్టింది. మోహన్‌రెడ్డికి తీవ్రగాయాలు కాగా, పెద్దపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. భార్య శివపార్వతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. యాక్సిడెంటు చేసిన డ్రైవర్ గోలి రతన్ పోలీసులకు లొంగిపోయాడు.

పురుగుల మందు తాగి..

జూలపల్లి, సెప్టెంబరు 15 : మండల కేంద్రానికి చెందిన కల్లెం తిరుపతిరెడ్డి(45) జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆదివారం మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతిరెడ్డికి పిల్లలు లేరు. రెండేళ్ల క్రితం భార్య అనారోగ్యంతో మృతిచెందింది. అప్పటి నుంచి ఆయన మానసికంగా కృంగిపోయి పిచ్చిగా ప్రవర్తించేవాడని, ఈక్రమంలో మృతుడి తండ్రి రాజిరెడ్డికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో తల్లి కరీంనగర్ ఆసు పత్రికి తీసుకపోయి వైద్యం కోసం అక్కడనే ఉంటున్నారు. దీంతో జూలపల్లిలో ఇంటివద్ద ఒంటరిగా ఉన్న తిరుపతిరెడ్డి జీవితంపై విరక్తిచెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసు న్నాడు. మృతుడి తల్లి నర్సమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ధర్మగుండంలో గణపయ్య నిమజ్జనం


ధర్మగుండంలో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న అర్చకులు, సిబ్బంది

వేములవాడ, సెప్టెంబరు 15 : గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న ఆది దేవుడు విఘ్నేశ్వరుడి నిమజ్జనోత్సవం ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల కోసం రాజన్న ఆలయ ఆవరణలోని నాగిరెడ్డి మండపంలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుడికి ఆలయ అర్చకులు ప్రతీరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేకపూజలు చేశారు. చివరి రోజైన ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు, వేద పండితులు హవనము నిర్వహించి పూర్ణాహుతి, రాత్రి ప్రత్యేక పూజల తదుపరి పట్టణ వీధుల మీదుగా గణేశుడి శోభాయాత్ర కన్నుల పండు వగా నిర్వహించారు. ధర్మగుండంలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ఆలయ అధికారులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో గుండ్లపల్లి గురుకుల పాఠశాల



గుండ్లపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల

గన్నేరువరం, సెప్టెంబరు 15: మండలంలోని గుండ్లపల్లి స్టేజీ వద్ద నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో అసౌకర్యాలు వెక్కిరిస్తున్నాయి. పాఠశాలలకు వరుస సెలవులు ఇవ్వడంతో విద్యార్థినులను ఇంటికి తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులు ఆదివారం హాస్టల్‌కు వచ్చారు. హాస్టలో విద్యార్థినులు పడుతున్న అవస్థలను పరిశీలించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ హాస్టల్ ఆవరణలో మురుగు నీరు నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాత్ రూములకు డోర్లు కూడా ఊడిపోయి కనిపించడంతో హాస్టల్ నిర్వహణపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్‌తో సహా ఏ ఒక్క టీచరు హాస్టల్‌లో లేరన్నారు. ప్రిన్సిపాల్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాఠశాల గేటు ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

హాస్టల్‌ను మానకొండూరుకు మారుస్తాం

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

గుండ్లపల్లి స్టేజీ వద్ద కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను ఇటీవల స్వయంగా తనిఖీ చేశాను. హాస్టల్‌లోని విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నాను. హాస్టల్‌లో ప్రధానంగా మురుగు నీటి సమస్య ఉందని గుర్తించి ప్రిన్సిపాల్‌ను వివరణ కోరాను. మురుగునీరు బయటకు వెళ్లే మార్గం లేదని, హాస్టల్ భవనం అసౌకర్యంగా ఉందని తెలిపారు. బిల్డింగ్ యజమానితో ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని తెలపారు. దీంతో హాస్టల్‌ను మానకొండూరుకు తరలించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లాను. త్వరలోనే మానకొండూరులోని జూనియర్ కాలేజీకి హాస్టల్‌ను మారుస్తాము.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యురాలు

కథలాపూర్, సెప్టెంబరు 15 : మండల కేంద్రంలో ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ గ్రామాల నుంచి సుమారు 300 మంది రోగులు వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. స్త్రీలు, పిల్లలు, ఆర్థోపెడిక్ వైద్యులు ఆడెపు హర్షిత, వద్నాల నరేశ్, నడిమెట్ల సంతోష్, తిరుపతి రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని చార్టర్ ప్రెసిడెంట్ లోక బాపురెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పిడుగు సంజీవ్‌రెడ్డి, కార్యదర్శి ఎల్లాల ప్రతాప్‌రెడ్డి, కోశాధికారి సంజీవ్‌రెడ్డి, మామిడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, అల్లె పరమేశ్వర్, సతీష్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య ఉన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో కరస్పాండెంట్

రాయికల్, సెప్టెంబరు 15: రాయికల్ మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో పట్టణంలోని గ్రీన్ వుడ్ హైస్కూల్‌కు చెందిన 32 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో కీర్తి (కబడ్డీ, ఖోఖో), మహిత, గాయత్రి (కబడ్డీ, ఖోఖో, హై జంప్, వాలీబాల్), యశస్విని (ఖోఖో, రన్నింగ్), నన్విత (ఖోఖో)లు ఎంపికయ్యారు. అండర్-17 బాలుర విభాగంలో జాప ఆశ్రిత్, మణికంఠ, చరణ్, నల్ల హర్షవర్ధన్ (ఖోఖో), ఆరె సందీప్ (వాలీబాల్)లు ఎంపిక కాగా, అండర్-14 బాలికల విభాగంలో నక్షత, ఆరాధ్య, వైష్ణవి, అద్భుత, మనస్విని (కబడ్డీ, ఖోఖో, వాలీబాల్), అండర్-14 విభాగంలో రాము, యజ్ఞేష్, విదీష్, రితిక్, రిశిధర్ (కబడ్డీ, ఖోఖో, వాలీబాల్)లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను, పీఈటీ సత్య, ఉపాధ్యాయులను కర స్పాండెంట్, డైరెక్టర్ మిట్టపల్లి మహేష్ రెడ్డి, కాకర శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

ఉత్తమమైన సేవలతో మంచి గుర్తింపు

కోరుట్ల, సెప్టెంబరు 15 : ఉత్తమమైన సేవలతో వైదులకు మంచి గుర్తింపు లభిస్తుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రముఖ వైద్యులు స్వీతి అనూప్, అనూప్ రావుల ఆధ్వర్యంలో పట్టణంలోని కోరుట్ల నర్సింగ్ హోంలో రేనె ఎమర్జెన్సీ క్రిటికల్ హెల్త్ కేర్ సెంటర్‌ను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావుతో కలసి ప్రారంభించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తన అనుచరులతో కలిసి కేర్ సెంటర్ సందర్శించి వైద్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలు ఆసుపత్రిలకు చెందిన వైద్యులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వాగు వద్ద పనులను పరిశీలించిన కమిషనర్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ తిరుపతి

కోరుట్ల, సెప్టెంబరు 15 : పట్టణంలోని పెద్ద వాగు ప్రాంతంలో గణపతి నిమజ్జం కోసం ఏర్పాటు చేస్తున్న పనులను ఆదివారం మున్సిపల్ కమీషనర్ తిరుపతి పరిశీలించారు. మంగళవారం జరుగనున్న గణపతి నిమజ్జనాల కొరకు పట్టణంలోని పెద్దవాగు ప్రాంతంతో పాటు బతుకమ్మ గాటు, కంచర కుంట, ఎఖీన్‌పూర్ వాగులను కమీషనర్ పరిశీలించారు. నిమజనోత్సవ స్థలాల వద్ద విద్యుత్ దీపాలు, క్రేనుల ఏర్పాటుపై పరిశీలన జరిపి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీయర్ అరుణ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాజ్యాధికారం ద్వారానే యాదవుల అభివృద్ధి



న్యాయవాదిని సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

రాయికల్, సెప్టెంబరు 15: రాజ్యాధికారం ద్వారానే యాదవుల అభివృద్ధి జరుగు తుందని మండల యాదవ సంఘం అధ్యక్షుడు వాసరి రవి యాదవ్ అన్నారు. రాయికల్ మండల క్లబ్ ఆవరణలో ఆదివారం యాదవ సంఘం సమావేశం నిర్వహించారు. రాయికల్ మండలం నుంచి యాదవ సామాజిక వర్గానికి చెందిన న్యాయవాది మాదం మల్లేష్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. న్యాయవాద వృత్తి పట్టా సాధించి, ప్రజలకు సేవ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం యాదవ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీత, భాగవత గ్రంథాలను బహూకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు రెబ్బాను మల్లయ్య యాదవ్, మండల నాయకులు ఆసరి మల్లేష్ యాదవ్, బీనవేని కొమురయ్య యాదవ్, గడ్డం మల్లారెడ్డి యాదవ్, నూకల గంగాధర్ యాదవ్, కాశవేని రాజేశ్ యాదవ్, మాదం రాజు యాదవ్, అమ్ముల రాజేశ్ యాదవ్, దానవేని మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్‌కు ఘన సన్మానం

గొల్లపల్లి, సెప్టెంబరు 15: గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన, ఇటీవల ఏఎంసీ డైరెక్టర్‌గా నియమితులైన జేరిపోతుల కొమురయ్యను అంబేద్కర్ యువజన సంఘం, బాబు జగ్జీవన్ రామ్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొమురయ్యకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు తాండ్ర కిరణ్, ఉపాధ్యక్షులు తడగొండ విజయ్ కుమార్, దావుల రాకేష్, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు చెవులమద్ది సంతోష్, వికలాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాండ్ర రాజయ్య, చెవులమద్ది గంగాధర్, చిర్ర దిలీప్, నక్క విజయ్ పాల్గొన్నారు.

పార్వతీ తనయుడికి ప్రత్యేక పూజలు

● పలు మండపాల వద్ద అన్నదానం ● మహిళల కుంకుమ పూజలు

మెట్‌పల్లి, సెప్టెంబర్ 15(ఇబ్రహీంపట్నం) :పట్టణంలో వినాయక నవ రాత్రి ఉత్సవాలను మండప నిర్వహకులు, యువజన సంఘల నాయకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని పలు వినాయక మండపల వద్ద కుంకుమ పూజలు, సామూహిక సరస్వతి పూజలు నిర్వహించారు. వైఎస్ఎ వినాయక మండపం వద్ద మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలకిషన్ నగర్‌లో మండపం వద్ద హోమం, ప్రత్యేక పూజలు జరిపారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెండి వినాయకుడి వద్ద టెంకాయ అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక మండప నిర్వహకులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం వినాయక మండపాల్లో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. దూలూరులో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కథలాపూర్‌లో మహిళలు ఉండ్రాళ్ళ పాయసంగా పెట్టి కుంకుమ పూజలు చేశారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.



గణపతికి హారతి ఇస్తున్న పురోహితుడు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

కొడిమ్యాల: మండల కేంద్రంలో వినాయక మండపాల వద్ద ఆదివారం గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్థులకు అన్నదానం చేశారు. మల్యాల సీఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్సై సౌదం సందీప్, సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు పూజలు చేశారు.

పెగడపల్లి : మండలంలోని పలు గ్రామాలలోని వినాయక మండపాలలో ఆదివారం అన్నదానాలు, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. కుంకుమ పూజలు, అభిషేకాలు, నైవేద్యాల సమర్పణ చేసి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ రవికిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు ఏర్పాట్లు పరిశీలించారు.

రాయికల్ : మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని ఫోకస్ యూత్, వీరాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో ఆదివారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలాగే అల్లీపూర్ గ్రామంలోని రైడర్స్ వింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుని వద్ద మహిళల చేత కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాయికల్ పట్టణంలోని మేరు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద 108 రకాల నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

●పట్టణంలోని సంఘ మిత్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటను జిల్లాల నాగరాజు-సుస్మిత దంపతులు రూ.32001కు దక్కించుకున్నారు. వీరిని సంఘమిత్ర యూత్ అధ్యక్షుడు పటేల్ శివారెడ్డి, కోశాధికారి పాలడుగు అనిల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పడిగెల కిరణ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, శివాజీ గోనెకాపు రైతు సంఘం సభ్యులు అభినందించారు.

●రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం వినాయక నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథులను డప్పు చప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలోని పలు వీధుల్లో నెలకొల్పిన వినాయక మండపాల్లో ఆదివారం రద్దీ నెలకొంది. మహిళలు, కుంకుమ పూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, వైస్‌చైర్మన్ ఇం దారపు రామయ్య, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, ఆర్యవైశ్య వర్తక సంఘాల మండల, పట్టణ శాఖల అధ్యక్షులు సంతోష్ కుమార్, మురికి శ్రీనివాస్, కోశాధికారులు, ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జక్కు పద్మ, పట్టణ అధ్యక్షురాలు గందె పద్మ పాల్గొన్నారు.



దూలూరులో పూజల్లో పాల్గొన్న నాయకులు

భీమారం: మన్నెగూడెం గ్రామంలోని పద్మశాలి సంఘం, ఈదుల లింగంపేట గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి వినాయక మండపాల వద్ద పూజలు నిర్వహించారు.

కోరుట్ల : పట్టణంలోని పలు వార్డులతో పాటు వివిధ దేవాలయాలలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వివిధ మండల పాల నిర్వహకులు మహిళలకు ముగుల పోటీలను నిర్వహించగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలకు బహుమతులను అందజేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌లు వేరువేగా ప్రత్యేక పూజలలో పాల్గొన్ని అన్నదాన కార్యక్రమంతో పాటు విజేతలకు బహుమతులను అందించారు.

బీర్‌పూర్: మండలంలోని ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పలువురు గణేష్ మండపాల నిర్వహకులు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కాలనీల్లో ఏర్పాటు చేసిన గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గొల్లపల్లి: మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తులు గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని శ్రీరాములపల్లె గ్రామంలోని మహంకాళి సేన యూత్, ముదిరాజ్ సంఘం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలను ఎస్సై సతీష్‌కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువకులు ఎస్సైని, ఏఎంసీ చైర్మన్ రాజిరెడ్డిని ఘనంగా సన్మానించారు.



మల్లాపూర్‌లో సామూహిక కుంకుమ పూజలు



మెట్‌పల్లిలో పూజలు నిర్వహిస్తున్న సీఐ దంపతులు



రాయికల్ మేరు సంఘం ఆధ్వర్యంలో 108 నైవేద్యాలు



వినాయకుడికి టెంకాయాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్యులు

వృద్ధులకు అన్నదానం

కొడిమ్యాల, సెప్టెంబరు 15: తారకరామ నగర్‌లోని అనాథ ఆశ్రమంలో ఉన్న అనాథ వృద్ధులకు ఆదివారం మండల కేంద్రంలోని రాయల్ బడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ వృద్ధులకు అన్నదానం చేయటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు మాణిక్యం శ్రీనివాస్, ఊటుకూరి మహేష్‌రెడ్డి, కాయిత రమేష్, గాజుల శివ, మాల్విక్, సన్విత్ ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

భీమారం, సెప్టెంబరు 15: భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కొత్తపెల్లి శివప్రసాద్‌కు మంజూరైన రూ.9 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌చార్జి బూరం అరుణ్, కాటిపెల్లి మహేష్, మైదం రాజశేఖర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పత్తి పంట ధ్వంసం

కోనరావుపేట, సెప్టెంబరు 15: కోనరావుపేట మండలం మామిడిపల్లి శివారులోని పత్తి పంటను అడవి పందులు ధ్వంసం చేశాయి. గ్రామానికి చెందిన మోకిటే కృష్ణస్వామి అనే రైతుకు చెందిన రెండు ఎకరాల పత్తి పంటను ధ్వంసం చేశాయి. ధ్వంసం చేసిన పత్తి పంటకు అధికారులు నష్టపరిహారం అందించాలని బాధిత రైతు కోరాడు.

సందడిగా నిమజ్జనోత్సవం

సిరిసిల్ల, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జనోత్సవాల సందడి జిల్లా కేంద్రంలో మొదలైంది. సెలస్టియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం ఎంతో భక్తి శ్రద్ధలతో గణేష్ నిమజ్జనాన్ని నిర్వహించారు. అశోక్‌నగర్ నుంచి చేనేత చౌక్, అంబేద్కర్ చౌరస్తా, గాంధీచౌక్ నుంచి మానేరు తీరం వరకు శోభాయాత్ర నిర్వహించారు. మానేరు వాగులో వినాయకున్ని నిమజ్జనం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ



స్వామివారి దర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తులు

వేములవాడ, సెప్టెంబరు 15: వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం ఆదివారం భక్తులతో రద్దీగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు తమ ఇష్ట దైవమైన రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు అందు కుంటున్న బొజ్జ గణపయ్యను దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో వినోద్ రెడ్డి నేతృత్వంలో అధికారులు ఏర్పాట్లు చేశారు.

పీసీసీ అధ్యక్షుడికి రాజన్న ప్రసాదం

వేములవాడ, సెప్టెంబరు 15: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ రాజరాజేశ్వరస్వామి ప్రసాదాన్ని అందజేశారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆదివారం బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్ మహేష్ కుమార్‌గౌడ్‌ను స్వామివారి శేషవస్త్రంతో సన్మానించి ప్రసాదం అందజేశారు.



పీసీసీ అధ్యక్షుడిని సత్కరిస్తున్న ఆది శ్రీనివాస్

వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

కొడిమ్యాల, సెప్టెంబరు 15 :మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవెం కటేశ్వరస్వామి ఆలయంలో శ్రవణ నక్షత్రం సందర్భంగా ఆదివారం గ్రామ తాజా మాజీ సర్పంచు ఏలేటి మమతనర్సింహరెడ్డి కుటుంబ సభ్యులు గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి సహస్ర పుష్పాభిషేకం, ప్రత్యేక పూజలు ఆలయ పూజారి నాగరాజు రమేష్ నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

మహేష్ గౌడ్‌ను సన్మానించిన జువ్వాడి

కోరుట్ల, సెప్టెంబరు 15 : తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం కాంగ్రెస్ నియజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు సన్మానించి అభినందించారు. హైదరాబాదు గాంధీ భవన్ వేదికగా నిర్వహించిన పీసీసీ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన మహేష్ గౌడ్‌ను జువ్వాడి నర్సింగ రావు కలిసి అభినించి సన్మానించారు.

సహారా బాధితులు ఏకం కావాలి

బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పూజిత

కొడిమ్యాల, సెప్టెంబరు 15 : సహారా ఇండియా గ్రూప్ వారు గడువు తీరినా డబ్బు చెల్లించడం లేదని అందుకే బాధితులం ఏకం కావాలని సహారా ఇండియా గ్రూప్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పూజిత పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో సహారా ఇండియా గ్రూప్ బాధితులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు మాట్లాడుతూ బాధితులంతా ఉద్యమం చేస్తే తప్ప మన డబ్బులు మనకు రావన్నారు. ప్రభుత్వం కూడా స్పందించడం లేదని ఆమె అన్నారు.

ఇతర రాష్ట్రాలలో మోసపోయిన వారికి న్యాయం జరిగిందన్నారు. పేదల డబ్బులు తీసుకుని మోసం చేస్తున్న సహారా సంస్థపై చర్యలు తీసుకోవాలని సీఎంను ఈ సందర్భంగా కోరారు. ఆందోళన అనంతరం సహారా బాధితుల సంఘం జిల్లా అధ్యక్షుడి గా బైండ్ల నారాయణ, ఉపాధ్యక్షుడిగా సిరిసిల్ల సురేష్, ప్రధాన కార్యదర్శిగా వీరబత్తిని రాజేశ్వరిని ఎన్నుకు న్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సహారా బాధితుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బాధితులు పాల్గొన్నారు.

ప్రతిపాదనలకే పరిమితమైన..

చిలుక వాగుపై బ్రిడ్జి నిర్మాణం

● ప్రతిపాదనలు పంపినా పట్టించుకోని అధికారులు.. ● స్థానికులకు తప్పని ఇక్కట్లు

కొడిమ్యాల, సెప్టెంబరు 15 : అధికారుల నిర్లక్ష్యానికి తోడు ప్రజాప్రతినిధుల పట్టింపు లేని తనంతో కొడిమ్యాల బస్టాండ్‌ను ఆనుకొని ఉన్న చిలుక వాగుపై బ్రిడ్జి నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితమైంది. కొడిమ్యాల బస్టాండ్ వాగు ఒడ్డుకు సమీపంలో 15 ఏళ్ల క్రితం నిర్మించారు. మండల కేంద్రమైన కొడిమ్యాలకు రావాలంటే చిలుక వాగుపై నిర్మించిన లోలెవల్ కల్వర్టు పై నుంచి రావాల్సి ఉంటుంది. కొడిమ్యాలకు ప్రధాన రహదారిగా ఉన్న చిలుక వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం చేయాలని 25 ఏళ్లుగా తూతూ మంత్రంగా అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. పలు మార్లు భారీ వర్షాలు కురిసినప్పుడు కొడిమ్యాల బస్టాండ్ ఇవతలి వైపున్న వారు గ్రామం లోపలికి పోవటానికి పూర్తిగా అంతరాయం ఏర్పడుతుంది.

గ్రామంలో పలు ప్రభుత్వ పాఠశాలలు, పోలీస్ స్టేషన్, గ్రామ పంచాయతీ కార్యాలయం, పలు బ్యాంక్ శాఖలకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతాయి. ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకొని చిలుక వాగుపై బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

వాగుపై బ్రిడ్జ్ నిర్మించాలి

లింగాల అజయ్, గ్రామస్తుడు

చిలుక వాగుపై లోలేవల్ కల్వర్టుపై బ్రిడ్జ్ నిర్మించాలి. మైసమ్మ చెరువు మత్తడి దూకితే మా ఇళ్ల లోకి నీరు చేరుతుంది. దీంతో ఇంట్లోని వస్తువులు పాడవుతాయి. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు పాములు, తేళ్ల రావటంతో ఇబ్బందుల పాలవుతున్నాం. అధికారులు పట్టించుకొని బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలి.





చిలుకవాగుపై ఉన్న లో లెవల్ కల్వర్టు..నీటితో నిండిన లో లెవల్ కల్వర్టు(ఫైల్)